నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 361 | గురువారం, 28 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# ముంచేసిన.. అకాలం!

## తడిసిన వడ్లు, మొక్కజొన్నలు

- ఏపీ, తెలంగాణలో పంటలకు భారీ నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన మక్కలు, వడ్లు
- వానకు కొట్టుకుపోయిన ఆరబోసిన వడ్లు
- అన్నదాతల కళ్లలో కన్నీళ్ల సెలయేళ్లు
- తడిసిన వడ్లు కొని ఆదుకోవాలని వేడుకోలు

5



కరీంనగర్‌లోని మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడిసిపోయిందని చూపుతున్న రైతు

ధాన్యం కొనకుండా తెలంగాణ ప్రభుత్వం ఆలస్యం చేస్తుంటే.. మరోవైపు అకాల వర్షాలు అన్నదాతలను ముంచుతున్నాయి. మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వానతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు, కల్లాల్లో ఆరబోసిన వడ్లు, మక్కజొన్నలు తడిసిపోయాయి. పలు చోట్ల భారీ వర్షం ధాటికి నీళ్లలో ధాన్యం కొట్టుకుపోయింది. ఎన్నో కష్టాలకు ఓర్చి పంట పండిస్తే.. కొనే దిక్కు లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. అకాల వర్షానికి కొట్టుకుపోయిన వడ్లను చూసి విలపిస్తున్నారు. కాగా, కొందరు టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకోగా.. మరికొందరు కవర్లు కప్పేలోగా పంట వర్షార్పణమైంది. కష్టమంతా నీటి పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. యార్డుల్లో వరి, మక్కను 20 రోజులుగా కాపాడుకుంటూ వస్తే.. చివరకు వరుణదేవుడు నిండా ముంచాడని కన్నీరు పెడుతున్నారు.

-హైదరాబాద్ / అమరావతి, వాస్తవ తెలంగాణ

# గ్రామ పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతీ నెలా మొదటి తారీఖునే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్కతో కలిసి సమీక్ష? నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఐఏఎస్ అధికారులకు నెల నెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా జీతాలు అందాలన్నారు. సిబ్బంది జీతాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతీ నెలా రూ.50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలన్నారు. స్వంత ఆదాయంపై గ్రామపంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70(3) ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ స్వంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ఆసరా పింఛన్ల ప్రస్తుత విధానాన్ని మార్చి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమచేయాలని సీఎం ఆదేశించారు. అర్హులకే పింఛన్లు అందేలా ఓటర్ ఐడీ, ఆధార్, సీపెక్ డేటా ఆధారంగా స్ట్రీమ్ లైన్ చేయాలని సూచించారు. కొత్తగా అందించే పింఛన్లలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీరాజ్ ప్రతేక కార్యదర్శి దానకిషోర్, కమిషనర్ డి.దివ్య దేవరాజన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బండి భగీరథ్ ను జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. భగీరథ్‌ను మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఈరోజు ఉదయం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరిపి, మరిన్ని కీలక వివరాలు రాబట్టేందుకు పేట్ బషీరాబాద్ పోలీసులు కోర్టును ఆశ్రయించగా... న్యాయస్థానం మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం పోలీసులు చర్లపల్లి కేంద్ర కారాగారానికి చేరుకుని, భగీరథ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందుగా నిందితుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, భారీ భద్రత నడుమ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విచారణ ప్రక్రియ అంతా కూకట్‌పల్లి డీసీపీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతోంది.

# శంషాబాద్‌లో రూ.వెయ్యి కోట్ల భూ కుంభకోణం

- 170 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టా ఎలా అయ్యింది
- ఆర్డీవో, తహశీల్దార్ వేర్వేరు నివేదికలు ఇవ్వడమేంటీ
- ఈ స్కాం వెనుక ప్రభుత్వ పెద్దలెవరో తేల్చాలి
- సిట్ లేదా సీఐడీ విచారణ జరపాలి : మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

2

# రోడ్లపైకి మరో 60 కొత్త ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు

- టీజీఎస్‌ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టు తుది దశ పూర్తి
- రోజువారీ ప్రయాణికుల సంఖ్య 1.2 లక్షలకు చేరే అవకాశం
- గ్రీన్ మొబిలిటీకి మరో కీలక ముందడుగు

2

# రోడ్లపైకి మరో 60 కొత్త ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** హైదరాబాద్ నగరంలో పర్యావరణ హిత ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. నగరంలో సుస్థిర పట్టణ రవాణా అభివృద్ధికి కట్టుబడి ఉన్న టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టులో భాగంగా మరో 60 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు బుధవారం నగర రోడ్లపైకి రానున్నాయి. ఈవీ ట్రాన్స్ ప్రైయివేట్ లిమిటెడ్ , టీజీఎస్ఆర్టీసీ సంయుక్త భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకమైన టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టులో భాగంగా ఓలెక్ట్రా తయారు చేసిన 12 మీటర్ల లో–ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులను కూకట్‌పల్లి డిపోలో బుధవారం రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వీసీ, ఎండీ నాగిరెడ్డి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించనున్నారు. ఈ కొత్త బస్సుల చేరికతో టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్ట విజయవంతమైంది. ఇది హైదరాబాద్ నగరంలో పర్యావరణ అనుకూల ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టు కింద మొత్తం 450 నాన్–ఏసీ, 50 ఏసీ లో–ఫ్లోర్ ఎలక్ట్రిక్ సిటీ బస్సులు హైదరాబాద్ నగర ప్రజా రవాణా సేవలను బలోపేతానికి ప్రవేశ పెడుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కింద కంటోన్మెంట్ (సీఎన్‌టీ), హెచ్ సీయూ , మియాపూర్, హయత్‌నగర్, రాణిగంజ్ డిపోల నుంచి 440 ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా సేవలందిస్తున్నాయి. ఇప్పుడు కూకట్‌పల్లి డిపో నుంచి చివరి దశలో 60 బస్సులు చేరడంతో మొత్తం 500 ఎలక్ట్రిక్ బస్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. సౌకర్యవంతమైన ప్రయాణం, విశ్వసనీయ సేవలు, పర్యావరణహిత లక్షణాల కారణంగా ప్రజలు వీటిని అధికంగా వినియోగించి ఆదరిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజుకు సుమారు ఒక లక్ష మంది ప్రయాణికులు ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగిస్తున్నారు. కొత్తగా 60 బస్సులు చేరడంతో రోజువారీ ప్రయాణికుల సంఖ్య 1.2 లక్షలకు పెరిగే అవకాశం ఉందని అంచనా . ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులు సులభంగా ఎక్కేందుకు, దిగేందుకు అనువైన లో–ఫ్లోర్ డిజైన్, విశాలమైన, సౌకర్యవంతమైన సీటింగ్, పూర్తిగా పర్యావరణహిత జీరో ఎమిషన్ టెక్నాలజీ, శబ్ద కాలుష్యాన్ని తగ్గించే ఆధునిక వ్యవస్థ, అత్యాధునిక భద్రతా సదుపాయాలు , నగర ప్రయాణాలకు అనువైన సాఫ్ట్, సౌకర్యవంతమైన రైడింగ్ అనుభవం కలిగి ఉన్నాయి. టీజీఎస్ఆర్టీసీ , ఈవీ ట్రాన్స్ సంస్థలు సంయుక్తంగా అమలు చేసిన ఈ 500 బస్సుల ప్రాజెక్టు, హైదరాబాద్ నగరంలో గ్రీన్ మొబిలిటీ ప్రోత్సాహానికి, ప్రపంచ స్థాయి ప్రజా రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా నగర కాలుష్యం తగ్గడం, ప్రజా రవాణా సేవల ప్రాప్తి పెరగడం, అలాగే పెద్ద స్థాయిలో ఎలక్ట్రిక్ మొబిలిటీ వినియోగం పెరగడం వంటి ప్రయోజనాలు నగరానికి లభించనున్నాయి.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి: తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులు సమావేశమై తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు ప్రస్తుతం జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ మంద బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు నేడు అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర కష్టాలు పడుతున్నారని అన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులకు పంపించలేని దుస్థితిలో ఎంతో మంది ఉద్యమకారులు జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజాపాలనలోనైనా ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు కనీస గౌరవ వేతనం అందించడంతో పాటు హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా శ్రీనివాస్, వాలందాస్ మల్లేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, చింతల రాజు, అంజనేయులు, దప్పు జీవన్ కుమార్, రామకృష్ణ గౌడ్, ఎండి గరీబ్, వడ్డెర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో రూ.వెయ్యి కోట్ల భూ కుంభకోణం



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** రైతుల ధాన్యం కొనుగోలు చేతగాదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాదు గానీ, ప్రభుత్వ భూములను అందిన కాడికి కాంగ్రెస్ నాయకులు కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. శంషాబాద్‌లో రూ.వెయ్యి కోట్ల భూ కుంభకోణాన్ని ధారాలతో సహా బయట పెడుతున్నామని అన్నారు. దీనిపై సిట్ లేదా సీఐడీ విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భాగస్వాములైన పెద్దలెవరో తేల్చాలనీ, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లో173 నుంచి 183 మధ్య ఉన్న భూమిలో 170 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే కుట్ర జరిగిందని చెప్పారు.అది ప్రభుత్వ భూమి అని, దాన్ని ఆక్రమణకు గురి కాకుండా ఉండాలని తహశీల్దార్ ను ఆర్డీవో ఆదేశించారని గుర్తు చేశారు. ప్రొహిబిషన్ జాబితా 22ఎలో పెట్టాలన్నారని చెప్పారు. ఈ ఏడాది జనవరి 30న హైకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్ లో పొందుపర్చారని అన్నారు. ఇది ప్రభుత్వ భూమి అని ఫ్రిబవరి 24న తహశీల్దార్ తేల్చారని వివరించారు. నాలుగు రోజుల తర్వాత ఫిబ్రవరి 28న ఈ భూమి ప్రయివేటు వ్యక్తులకు చెందుతుందని తహశీల్దార్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. నాలుగు రోజుల్లోనే ప్రభుత్వ భూమి ప్రయివేటు భూమి ఎలా అయ్యిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ భూమిని భూ భారతి ఆన్ లైన్ లో కూడా పెట్టాలన్నారని చెప్పారు.ఆర్డీవో, తహశీల్దార్ రెండు భిన్నమైన నివేదికలు ఇస్తే జీపీ రెవెన్యూ హైకోర్టుకు ఎలా ఇచ్చారని అడిగారు. ఏ ఆదేశాలైనా కలెక్టర్ ఆమోదంతో హైకోర్టుకు వెళ్తుందనీ, కలెక్టర్ ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. దీన్ని అడ్వకేట్ జనరల్ (ఏజీ) ఏ రకంగా ఆమోదించారని అన్నారు. రూ.వెయ్యి కోట్ల విలువైన భూములకు సంబంధించి ఇంత పెద్ద కుంభకోణం జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ స్కాం గురించి మీడియాలో వస్తే ఈ కేసులో కేవలం తహశీల్దార్‌ను కలెక్టరేట్ కు బదిలీ చేసి ఊరుకున్నారని చెప్పారు. ఏసీబీ అధికారులు తనిఖీలకు వెళ్లారనీ, ప్రభుత్వ పెద్దలు ఏం చెప్పారో ఏసీబీ వారు వెనక్కి వచ్చారని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు ఇందులో ఉన్నాడు కాబట్టే ఏసీబీ వెనక్కి వచ్చిందని ఆరోపించారు. ఒత్తిడి కారణంగానే తహశీల్దార్ కేవలం బదిలీ అయ్యారని చెప్పారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.తహశీల్దార్‌ను కాపాడటంలో ఉన్న పెద్దలెవరు వారు బయటకు రావాలని డిమాండ్ చేశారు. భూ భారతిలో భూమి చేరాలంటే దరఖాస్తు పెట్టాలనీ, ఆర్డీవో దాన్ని ఆమోదించాలని చట్టంలో ఉందన్నారు. కానీ తహశీల్దార్ భూ భారతిలో పెట్టాలని చెప్పగానే అది నమోదైందని వివరించారు. 170 ఎకరాలు ప్రభుత్వ పట్టా భూమిని ఎలా ఎక్కించారని ప్రశ్నించారు.ఈ భూమిని ఎందుకు వెనక్కి తీసుకోరనీ, ఎందుకు నిషేధిత జాబితాలో పెట్టరని అడిగారు. తహశీల్దార్ ఆదేశాలను సస్పెండ్ చేయాలనీ, ఆ అధికారిని సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆర్డర్ మీద అప్పీల్‌కు వెళ్లాలనీ, ఆ భూమిని తిరిగి నిషేధిత జాబితో పెట్టాలని కోరారు. జగిత్యాలలో ఆర్టీసీ డ్రైవర్ పై సస్పెన్షన్ వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డ్రైవర్ అశోక్ ధాన్యం కొనుగోలు చేయాలని మాట్లాడితే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఆయన సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్ కు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. దీనిపై న్యాయపోరాటం, ప్రత్యక్ష పోరాటానికి పూనుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు పి సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ హఠావో –సింగరేణి బచావో : హరీశ్‌రావు**

కాంగ్రెస్ హఠావో –– సింగరేణి బచావో అనేది బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితి ఇట్లనే ఉంటే సింగరేణి లో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని చెప్పారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్ అంశం కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. త్వరలో సింగరేణికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయట పెడతామని చెప్పారు.

**సింగరేణి ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : కొప్పుల ఈశ్వర్** సింగరేణి ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవాధ్యక్షులు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఏ కార్మిక సంఘంతో పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష సిరికొండ మధుసూదనాచారి, టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి, సింగరేణి ప్రాంత బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన బాలయ్యను అభినందించిన ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్‌చెరు నియోజకవర్గం విద్యుత్‌నగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ విద్యుత్‌నగర్ అధ్యక్షుడు పెద ముత్తని బాలయ్య శ్రీలంకలో నిర్వహించిన "మాస్టర్స్ అథ్లెటిక్స్ శ్రీలంక 12వ వార్షిక ఛాంపియన్‌షిప్––2026" పోటీలలో ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు. కొలంబోలోని సుగతదాస స్టేడియంలో మే 23, 24 తేదీలలో జరిగిన ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలలో 70 ప్లస్ పురుషుల విభాగంలో బాలయ్య డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం గెలుచుకున్నారు. అలాగే జావెలిన్ త్రోలో కూడా ద్వితీయ స్థానం సాధించి మరో రజత పతకాన్ని అందుకున్నారు. హామర్ త్రో పోటీలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా షాట్‌పుట్ విభాగంలో కూడా ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ను బాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన బాలయ్య ను ఆదర్శ్ రెడ్డి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యుత్‌నగర్ ప్రాంతానికి చెందిన బాలయ్య అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు బాలయ్య ను అభినందించారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జక్కుల మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /**.అన్నా జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, యువత, కాలనీ వాసులు, అభిమానులు మరియు అనుచరుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్న ఆయన




నాయకత్వాన్ని పలువురు కొనియాడారు. కేక్ కటింగ్ కార్యక్రమం, శాలువా సన్మానాలు మరియు శుభాకాంక్షలతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ప్రజల అభివృద్ధి, కాలనీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వీర సావర్కర్ జయంతి ఉత్సవాలు









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో మేరా యువభారత్, సిద్దిపేట్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వీర సావర్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల జయంతి ఉత్సవాలలో భాగంగా మొదటి స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, అత్యంత కఠినమైన కారాగార శిక్షను అనుభవించిన వీర సావర్కర్ జన్మదినాన్ని మేరా యువభారత్, సిద్దిపేట్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపినారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల మాట్లాడుతూ వీర సావర్కర్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించి, జాతీయ ఉద్యమంలో యువతను ముందు నడిపినారని, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడినందుకు అండమాన్ సెల్యులార్ జైలులో కఠిన కారాగార శిక్షను 1911 నుండి 1921 వరకు అనుభవించినారు అని తెలిపినారు . జైలు జీవితము తర్వాత రత్నగిరిలో గృహనిర్బంధంలో ఉన్నప్పుడు అంటరాని తనానికి వ్యతిరేకంగా కృషి చేయడమే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరము శ్రమించిన మహావీరుడని తెలిపినారు. భారతదేశంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక్కు దేవ్ వంటి విప్లవ వీరులకు వీర సావర్కర్ రచనలు మార్గదర్శకమని తెలిపినారు .బ్రిటిష్ అధికారిని చంపిన విప్లవ వీరుడు మదన్లాల్ దిన్రాకు న్యాయ సహాయాన్ని అందించినాడు అని, నేటి యువతకు వీర సావర్కర్ ఆదర్శమని, వీర సావర్కర్ ఆశయాలను నేటి యువత ఆకలింపు చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలిపినారు. మొదటి భారత స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఆనాటి స్వాతంత్రసమరవీరులకు ఆదర్శప్రాయంగా నిలిచి వారిని స్వాతంత్ర సమరంలో వారు ముందుకు సాగేటట్లు వారియందు ఉత్సాహాన్ని నింపిన మహావీరులు వీర సావర్కర్ అని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ లక్ష్మీ సౌభాగ్యం డాక్టర్ జోష్ణ ఉమామహేశ్వరి సీనియర్ అధ్యాపకులు



డాక్టర్ విజయ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక బృందము అధ్యాపకేతర బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హత్యా కేస్ ను చేధించి రీమాండ్కు పంపినా పోలీసులు,మరొక్క నిందితుడి కోసం గాలింపు చర్యలు.



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 22.05.2026 నాడు గబ్బిలాలపేట ,దొండ తోటలో సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగినటువంటి మగ వ్యక్తి శవము అనిల్ కుమార్ గా గుర్తించబడి ఇంటి ఓనర్ అయిన అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో దర్యాప్తులో భాగంగా నిన్న అనగా తేదీ 26.05 .2026 నాడు పోలీస్ వారికి నమ్మదగిన సమాచారం రాగా అనిల్ కుమార్ ని చంపినటు వంటి రాజ్పుత్ అజయ్ రాయ్ అలియాస్ జీనత్ సన్నాఫ్ రామ్ ప్రీత్ వయస్సు 30 సంవత్సరాలు వృతి .పెయింటింగ్ వర్క్ నేటి ఆఫ్ మహారాజ్గాన్ డిస్ట్రిక్ట్ ఉత్తరప్రదేశ్గా గుర్తించి అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తను పైన తెలిపిన చనిపోయిన అనిల్ కుమార్ ను తేదీ 18 .05.2026 సాయంత్రం చంపివేసినట్టు తెలిపినాడు. విచారణలో తెలిసింది ఏమనగా తేదీ 18.05. 2026 నాడు సాయంత్రం అనిల్ మరియు రాజ్పుత్ అజయ్ రాజ్ ఇద్దరు దావత్ కు పోయి మద్యం తాగి సాయంత్రం సుమారు నాలుగు గంటలకు అంబేద్కర్ నగర్లోని అనిల్ కుమార్ ఇంటికి వచ్చినారు. అప్పటికే మరొక వ్యక్తి రోహిత్ మద్యం తాగి అనిల్ ఇంట్లోనే ఉన్నాడు .సాయంత్రం ఐదు గంటల సమయంలో రాజ్ పుత్ అజయ్ రాయ్ ను అనిల్ తన కూలి డబ్బులు ఇవ్వమని అడుగగా మరియు అతని డబ్బులు ఇంటికి పంపించమని 8000 /- అడిగా అనిల్ అనే రాయ్ ను బూతులు తిడుతూ నీ డబ్బులు నీకు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో పోని ఇష్టం వచ్చినట్టు మాట్లాడాడు .దాంతో రాజ్పుత్ అజయ్ రాజ్ బూతులు తిట్టొద్దు అని అడగగా అలానే తీస్తాను ఏం చేసుకుంటావో చేసుకో అనగా అజయ్ రాయ్ వెంటనే అనిల్ కుమార్ ను చేతులతో కొట్టి పక్కన ఉన్న ఒక కర్రను తీసుకొని అనిల్ యొక్క తల మీద వీపు వెన్నుపూస మీద బలంగా చాలాసార్లు కొట్టారు .అదేవిధంగా రోహిత్ కూడా అదే కర్ర తీసుకొని అనిల్ యొక్క తల వెనుక భాగం మరియు వీపు భాగంలో గట్టిగా కొట్టగా అనిల్ కుమార్ అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. అనిల్ కుమార్ మరణించాడు అనుకోని నిర్ధారించుకొని ఇద్దరు రూమ్ లో నుండి పారిపోయారు. అయితే వెళ్తూ వెళ్తూ అజిత్ రాయి అనిల్ సెల్ ఫోన్ తీసుకొని ఇన్ని రోజులు వస్తున్నాడు. సిగ్నల్స్ ఆధారంగా అజిత్ రాయ్ ను అదుపులో తీసుకొని విచారించగా జరిగిన విషయం తెలిపినాడు. కావున రాజ్పుత్ అజయ్ రాయిని రీమాండ్కు తరలించడం జరిగింది. ఈ కేసులో మరొక నిందితుడైన రోహిత్ కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది అని పోలీస్ అధికారులు తెలిపారు.



# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనితను పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాఅందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం ముద్దాయిపేట గ్రామానికి చెందిన అనిత సంగారెడ్డి మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు పద్ధతిన శానిటేషన్ వర్కర్గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆమె మూడు నెలలుగా జీతం రావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందించారు ఈరోజు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అనితను ఎమ్మెల్యే పరామర్శించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన ఆమెతో మాట్లాడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా అనిత మాట్లాడుత తమ కుటుంబంలో కొనసాగుతున్న భూ వివాదాలుతరచూ జరుగుతున్న గొడవల కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈ నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జీతం విషయంలో గత నెల జీతం ఇప్పటికే అందుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో పోలీస్ స్టేషన్కు రావాలని సమాచారం రావడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేకంగా వ్యక్తిని పంపించి ఆమెను పోలీస్ స్టేషన్కు తరలించే ఏర్పాట్లు చేశారుఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు వేతనాల సమస్యల వల్ల ఎవరూ ఆత్మహత్యాయత్నాలకు పాల్పడొద్దని సూచిస్తూప్రతి కార్మికుడికి తాము అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్, శ్రవణ్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# పారిశుధ్యం పర్యవేక్షణలో కాప్రా డిసి శ్రీహరి, సూపర్ వైజర్ సుదర్శన్, రఘు ప్రసాద్

## బక్రీద్ వ్యర్థాలకూ బ్లాక్ కవర్ లను అందించినా కాప్రా డిసీ,




చక్రిపురం నుండి చర్లపల్లి జైలు వరకు చెత్తకుప్పలను గమనించి సంబంధిత రామ్కీ సిబ్బందికి ఆ రోడ్డు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డి.ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ రామ్కీ, ఉప్పల్ జోన్ క్లస్టర్ ఇంచార్జ్ వేణు, జోనల్ ఇంచార్జ్ కృష్ణ సర్కిల్ ఇంచార్జ్ నవీన్ రెడ్డి,సూపర్వైజర్ రాంబాబు, జవాన్ రామకృష్ణ, సుధీర్,ఎస్. ఎఫ్. ఏ, రాజ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో జరుపుకోబోయే బక్రీద్ పండుగ సందర్భంగా మజీద్ మరియు ఇతర మేకల విక్రయ కేంద్రాల వద్ద పారిశుద్ధ్యనికి భంగం వాటిల్లకుండా నిరుపయోగ వ్యర్థాలను సేకరించడానికి బ్లాక్ కవర్స్ అందజేశారు. ఇందుకు ప్రత్యేక వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు.

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ హెల్త్ అండ్ శానిటేషన్ రఘు ప్రసాద్ బుధవారం కాప్రా సర్కిల్ వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా ఏ.ఎస్ రావు నగర్ కుషాయిగూడ,చక్రిపురం, చిన్నచిర్లపల్లి,పెద్ద చర్లపల్లి, ఈ.సీ నగర్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతాలను సందర్శించారు. ఇందులో భాగంగా సైనిక్పురి చౌరస్తాలో గల షీ,టాయిలెట్ కు సంబంధించి డ్రైనేజీ, మరియు వాటర్ కనెక్షన్ సరిగా లేనందున అట్టి విషయమై సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు పనులు పూర్తి చేయవలసిందిగా మరియు వినియోగంలోకి రావడానికి, మరియు కేటాయింపునకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. మరియు



# జవహర్ నాగర్ లో పలు సమస్యల పై పరిశీలనకు డిసి వసంత ఆదేశం..

## -ఎన్యూమ రేటర్లలకు ప్రజలు పూర్తీ స్థాయిలో సహకరించాలి..






**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో బుధవారం తేదీ:27.05.2026 మధ్యాహ్నం 11:00 గంటలకు కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ కార్యాలయంలో (సెన్సస్ ) 2027 కి సంబంధించిసూపర్వైజర్లతో, కో-ఆర్డినేటర్లతో మరియు సూపర్ వైజరీ ఆఫీసర్లతో ప్రస్తుతం సర్వే జరుగుతున్న తీరు పై ఆరా తీశారు, క్షేత్రస్థాయిలో కొన్ని కాలనీలలో సమస్యలు ఉన్నాయని మరియు వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేసినారు. మరియు పట్టణ ప్రజలు కూడా సెన్సస్ ఎన్యూమ రేటర్లలకు పూర్తి స్థాయి లో సహకరించి ఇట్టి సర్వే విజయవంతంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ .వసంత, సూపర్ వైజరీ ఆఫీసర్లు , కో - ఆర్డినేటర్లు మరియు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తున్నది... చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..



వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అంది ంచిందని చెప్పారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభు త్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలతోపాటు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే రైతు రుణాలను మాఫీ చేసి, రైతుబంధు రూపాయలను రైతుల ఖాతాలు జమ చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, మేనేజర్ వి. అంజన్ కుమార్, టీఎంసీ జి. వినోద్ కుమార్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో పని చేస్తున్నదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉమెన్ తేమాటిక్ వీక్ లో భాగంగా బుధవారం శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎస్ హెచ్ జి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా చిరు వ్యాపారస్తులకు ఉదయం పోర్టల్ యందు రిజిస్ట్రేషన్లు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాలకు



# వెలుగుమట్ల, పరిగి, ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

## గవర్నర్ కు కవిత, విశారదన్ మహారాజ్ వినతి



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** వెలుగుమట్ల, పరిగి, ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని లోక్ భవన్ లో బాధితులను వెంట పెట్టుకుని వారు గవర్నర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రిపోర్ట్ తెప్పించుకుని న్యాయం చేస్తానని గవర్నర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వెలుగుమట్లలో ఇండ్ల కూల్చివేతలు, ట్రిపుల్ ఆలైన్ మెంట్ మార్పులు, రాయగిరిలో ట్రిపుల్ ఆర్ కోసం భూసేకరణ, కడ్లాపూర్ లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో పేదల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గవర్నర్ కు వివరించినట్టు తెలిపారు. రూ.వంద చీర ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేశానని కర్నోటక ముఖ్యమంత్రి చెప్పుకుంటున్నారని కవిత ఎద్దేవా చేశారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేత సందర్భంగా ఒక మహిళకు గర్భస్రావం అయిందనీ, ఆ కుటుంబం రోదన ఇప్పటికీ గుర్తుకొస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ రైతు కూడా సంతోషంగా లేరనీ, కల్లాల్లో ధాన్యం కొనుగోలు చేయటం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావటం లేదని విమర్శించారు. వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. భూభాధితుల కోసం ధర్మసమాజ్ పార్టీ, టీఆర్ఎస్ కలిసి చేసిన ఐక్య పోరాటంతో పాక్షికంగా విజయం సాధించినట్టు తెలిపారు. వెలుగుమట్ల లో భూ బాధితులకు అక్కడే ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వటంతో పాటు పరిగి, ట్రిపుల్ ఆర్ సేకరణ ను తాత్కాలికంగా ఆపేశారని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో నిర్వాసితులకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే గవర్నర్ ను కలిసి ఆయనకు అన్ని వివరాలు అందజేశామన్నారు. ట్రిపుల్ ఆర్ ఆలైన్ మెంట్ ను నాలుగు సార్లు మార్చిన విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆశ్చర్యపోయారన్నారు. దీనికి సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖకు కూడా గవర్నర్ కు అందజేశామన్నారు. ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి ఆ తర్వాత సమస్యలు పరిష్కారం కాకపోతే మళ్లీ పోరాట బాట పడతామని హెచ్చరించారు. లక్ష ఎకరాలు కొల్లగొట్టే కుట్ర : విశారదన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లక్ష ఎకరాల భూమి కొల్లగొట్టేందుకు పథకం పన్నారని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆరోపించారు. ఫోర్త్ సిటీ, ట్రిపుల్ ఆర్, పరిగి ఇండస్ట్రీయల్ కారిడర్, వెలుగుమట్ల లో భూ దోపిడీకి ప్లాన్ వేశారన్నారు. దీని పై ఎవరికి చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ న్యాయం చేస్తారని నమ్మకం ఉందన్నారు. లేదంటే తర్వలోనే పెద్ద ఎత్తున నిరసన తెలిపే కార్యక్రమాలు చేస్తామన్నారు.

# ఉద్యమం కారులు రాజు గౌడ్ సన్మానం భారత్ సేవా విభూషణ్ అవార్డు 2026

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ బోయిని పల్లి /.**(జీవల్లూరి ఫౌండేషన్ ) వారి ఆధ్వర్యంలో... బోయిన్పల్లి డివిజన్ తెలంగాణ ఉద్యమకారులు శ్రీ శ్రీశైలం చారి , శ్రీ జనగాని రాజు గౌడ్ , వాసు యాదవ్ , జ్ఞాపిక అవార్డులను రవీంద్రభారతిలో అందజేసినారు.ఈరోజు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్ గారు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సేవ, విద్య, ఆరోగ్య రంగాల్లో నిరంతరం సేవలందించాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు....ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య, చంద్రం గౌడ్, యాదగిరి, మధు గౌడ్, మోహన్, ఉదయ్ మేకల, పాల్గొన్నారు...





# ముంచేసిన.. అకాలం!

## అర్ధరాత్రి నుంచి ఈదురుగాలితో వాన

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మంగళవారం రాత్రి పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. ధాన్యం తడిసిపోవడం, మామిడి తోటలు దెబ్బతినడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. విద్యుత్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, పంటలు దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపడుతున్నారు. తమ పంటలకు అపార నష్టం వాటిల్లిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హైదరాబాద్** :వాస్తవ తెలంగాణ

- ఏపీ, తెలంగాణలో పంటలకు భారీ నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన మక్కలు, వడ్లు
- వానకు కొట్టుకుపోయిన ఆరబోసిన వడ్లు
- అన్నదాతల కళ్లలో కన్నీళ్ల సెలయేళ్లు
- తడిసిన వడ్లు కొని ఆదుకోవాలని వేడుకోలు



### మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో..

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సంగారెడ్డి, కొల్చారం, వెల్దుర్తి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాల వర్షం కారణంగా కోతకు సిద్దంగా ఉన్న పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### చిత్తూరు జిల్లాలో... ఒకరి మృతి

చిత్తూరు జిల్లాలో రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోగా, రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కార్వేటినగరం మండలంలో పిడుగుపాటుకు వెంకటస్వామి అనే వ్యక్తి మృతిచెందారు. పాతపాలెంలో కారుపై చింత చెట్టు కూలింది. ఉద్యాన పంటలైన బొప్పాయి, మామిడికి అపార నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చిలకలూరిపేట

దండ ముడి గ్రామం లో ఈదురు గాలుల తీవ్రతకు సోలార్ ప్లేట్లు ఎగిరిపడి ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైన విషాద ఘటన చోటుచేసుకుంది.

### కర్నూలు జిల్లాలో..

కర్నూలు జిల్లాలో.. కర్నూలు జిల్లాలో పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాన ధాటికి పలు కాలనీలు జలమయం అవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



### శ్రీసత్య సాయి జిల్లాలో

కదిరిలో సుమారు నాలుగు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో కదిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలోకి నీరు చేరింది.

### నెల్లూరు జిల్లాలో..

నెల్లూరు జిల్లాలో అర్ధరాత్రి నుంచి భారీ ఈదురు గాలులు వీచాయి. నెల్లూరు నగరంతో పాటు అనేక మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేజర్ల మండలంలో రెండు గంటలకు పైగా విద్యుత్ అంతరాయం కొనసాగగా, కోవూరులో నాలుగు గంటలపాటు కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బోగోలు మండలంలో పెనుగాలుల కారణంగా మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల చెట్లు, కొమ్మలు విరిగి రహదారులపై పడటంతో రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది.

### సిద్దిపేట జిల్లాలో..

సిద్దిపేట జిల్లాలో.. సిద్దిపేట జిల్లాలో కూడా పలు చోట్ల గాలివాన బీభత్సం సృష్టించింది. దుబ్బాక మార్కెట్ యార్డుతో పాటు పలు ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికే మార్కెట్‌లో ధరలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ఇప్పుడు వర్షాల కారణంగా పంట నష్టపోవడం రైతులకు మరింత భారంగా మారింది.

### జగిత్యాల జిల్లాలో..

జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లో నిన్న(మంగళవారం) రాత్రి భారీ వర్షం కురిసింది. ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ గ్రామంలో మహాలక్ష్మి ఆలయం వెనుక ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడటంతో మంటలు చెలరేగాయి. స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా ప్రజలు భయంతో ఇళ్లకే పరిమితమయ్యారు.

### ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో..

జగ్గయ్యపేట, నరసరావుపేట పరిసరాల్లో గాలి వాన ధాటికి భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ములకలూరు - నత్తెనపల్లి మార్గంలో రాకపోకలు స్తంభించి పోయాయి.



### నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలో ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. శ్రీరామ్ నగర్ కాలనీలో ఓ ఇంటి పైకప్పు గాలికి ఎగిరిపోవడంతో కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఒక్కసారిగా వచ్చిన గాలివానతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.



# రైతులపై అన్యాయం తక్షణమే ఆపాలి....- ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

- రైతుల నుండి క్వింటాకు రూ.50 వసూలుపై తీవ్ర ఆగ్రహం
- బస్తాకు 2 కిలోలు ం రైస్ మిల్లు వద్ద 2 కిలోల కోతపై ఆందోళన
- రైతులకు భారీ నష్టం కలిగిస్తున్న అక్రమ కోతలు
- 50 రోజులుగా వరి కోసి ధాన్యం కల్లాల వద్ద పోసి ఎదురుచూస్తున్నారు
- కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షాకాలం కారణంగా ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్ద అవుతుండటం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ధాన్యాన్ని తరలించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రైతుల నుండి క్వింటాకు రూ.50 వరకు అన్యాయంగా వసూలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. అంతేకాకుండా 40 కిలోల బస్తాకు ఇక్కడ 2 కిలోలు, రైస్ మిల్లు వద్ద మరో 2 కిలోలు కోత విధించడం రైతుకు భారీ నష్టం కలిగించే దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు.ఇలాంటి అక్రమ కోతలు రైతుల జీవనాధారంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని, ప్రభుత్వం వెంటనే దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత తీసుకురావాలని ఆయన కోరారు.ఇప్పటికీ రైతులు 50 రోజులుగా వరికొసి ధాన్యం కలాల వద్ద పొసి ఎదురుచూస్తున్నారు కానీ కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయల కూడా అమ్ముకుంటున్నారురైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వెంటనే తరలించి చెల్లింపులు వేగంగా చేయాలని అధికారులను హెచ్చరించారు. రైతు సంక్షేమం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కప్పర్గల కరుణాకర్, మాజీ సర్పంచ్ బట్టే శంకర్, సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ధర్మారెడ్డి, బిజెపి ఘట్కేసర్ మండల్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, సంకు మల్లేష్, గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్, పూస వెంకటేష్, ఎర్రోళ్ల మురళి, తోటకూరి శ్రీను, బద్దం నాగరాజు, గట్టుపల్లి అనిల్, మహేష్, సాల్వేర్ పాండు, గట్టుపల్లి రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ డివిజన్ లో పెండింగ్ పనులను పరిశీలించినా ఎంఎంసి కమిషనర్ సంచిత్ గంగ్వార్

-పాల్గొన్నా డిసిఎస్ ముప్పు రామారావు, మాజీ సర్పంచ్ అనురాధ యాదగిరి గౌడ్.







**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్,/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ ఎంఎంసి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ పెండింగ్‌లో ఉన్న సి సి రోడ్లు మరియు మురుగునీటి లైన్ పనులను తనిఖీ చేయడానికి దమ్మాయిగూడ 4వ డివిజన్ మేడ్చల్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ లోని సైలెంట్ ఎన్‌క్లేవ్, సన్‌షైన్ కాలనీ, జి వి ఆర్ ఎన్‌క్లేవ్, గార్డెన్యా ఎన్‌క్లేవ్, సురక్షా ఎన్‌క్లేవ్, ఈశ్వరయ్య ఎన్‌క్లేవ్, మారుతి నగర్ కాలనీ మరియు కుందన్‌పల్లిలోని కె ఎస్ ఆర్ టౌన్‌షిప్ రోడ్‌తో సహా పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ ముప్పారామారావు, పోటీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ అనురాధ యాదగిరి గౌడ్ మరియు స్థానిక కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..





**గడ్డ పోతారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లి నగర్, కిస్టాయపల్లి, ఖాజీపల్లి, జిఎంఆర్ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. హాజరైన మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# ఉప్పల్ బాగాయత్ అభివృద్ధి

**త్వరలోనే ఎంఎంసీ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం చేతుల మీదుగా భూమి పూజ..!**

**ఉప్పల్ బాగాయత్‌లో రూ.3.10 కోట్లతో ఖాళీ స్థలాల పరిరక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం.**






**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం ఉప్పల్ బాగాయత్‌లో విస్తృతంగా పర్యటించారు.

**పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:** "త్వరలోనే ఉప్పల్ బాగాయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎం ఎం సి భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు. ఇప్పటికే 10 ఎకరాల స్థలం ం 100 కోట్ల రూపాయలు సీఎం మంజూరు చేశారు.ఉప్పల్ బాగాయత్‌లో ఖాళీ స్థలాల పరిరక్షణకు రూ.3.10 కోట్లతో ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నాం. ఈరోజు ప్రహరీ గోడల నిర్మాణ పనులు, కొత్తగా ఏర్పాటు చేస్తున్న బోర్ పనులను పరిశీలించడం జరిగింది. ఉప్పల్ బాగాయత్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది. త్వరలోనే రూ.10 కోట్లతో మల్టీలెవల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,రూ.3.5 కోట్లతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం తో పాటు మిగతా అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడతాం" అని తెలిపారు.

కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ కాలనీ వాసులు వక్కంటి శ్రీనివాస్ రావు, బిజ్జుల రవీందర్ రెడ్డి, వంశీ చందర్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి ,విశ్వనాథ్, ఈగ సంతోష్ ముదిరాజ్,పూజల ప్రభాకర్,విప్లవ్ రెడ్డి,శివ ప్రసాద్ రావు, రావళి, స్వప్న, సుజాత, సూర్యగోపాల్, చారి, మూర్తి, మనోహర్ రెడ్డి, మహేష్, మురళి, రాఘవేంద్ర రెడ్డి, మల్లికార్జున్, సందీప్, యాదవల్లి రాజు, విప్లవ రెడ్డి, శ్రీనాథ్ రావు, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య పూజల ప్రభాకర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, వరకల మదన్ గౌడ్, ఖాజా మౌలానా,అలుగుల అనిల్, వెంకటేశ్, బీమ్ సేన్, ఉపేందర్, నాగి రెడ్డి, లింగ రెడ్డి, తదితరులు. పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయండి - రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** రైతుల గోసను ప్రభుత్వం వెంటనే పట్టించుకోవాలని, అకాల వర్షాలకు తడిసిన పూర్తి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రైతులు గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానందం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. తడిసిన ధాన్యాన్ని తక్షణమే సేకరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు మద్దతుగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపావని కుమార్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, రైతు సంఘం నాయకుడు మద్దుల బాల్‌రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ధర్నాలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు రాత్రింబవళు కష్టపడి పండించిన ధాన్యం వర్షాలకు తడిసి నష్టపోవడం బాధాకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం గుమ్మడిదల కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే భారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.కాగా ధర్నా నిర్వహిస్తున్న రైతులను సీఐ రమణారెడ్డి, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, రెవెన్యూ అధికారులు నచ్చజెప్పి ధర్నా విరమింప చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, రంగారెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లారెడ్డి,భాస్కర్, ఆకుల నర్సింహులు, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత ను సన్మానించిన నీలం మధు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్..శ్వేతను శాలువాతో సత్కరించి, అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్ లోని ఆయన కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించి నీలం మధు ఘనంగా సత్కరించి అభినందించారు, ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా అభిప్రాయపడ్డారు.అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిట్యాల శ్వేత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా గతంలో చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ఐలమ్మ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు, రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# పెన్షన్ అందుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలి- మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా రెన్యువల్ (పునరుద్ధరణ) చేసుకోవాలి. ఇందు కొరకు మీ దగ్గరలో ఉన్న క్రింది సూచించిన కేంద్రాలకు మీ ఆధార్ కార్డ్ తీసుకుని మీరు స్వయంగా వెళ్లి రెన్యువల్ చేసుకోవాలి. ఈ రోజు నుండి వచ్చే నెల 15వ తేదీ లోపు మీరు మీ పెన్షన్ ను రెన్యువల్ చేసుకోవలసి ఉంటుంది. లేదంటే మీకు అందుతున్న పెన్షన్ రద్దు చేయబడుతుంది. కావున పెన్షన్ అందుతున్న లబ్ధిదారులందరు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని కోరుచున్నాము అని అన్నారు.తేదీ: 27-05-2026 నుండి 15-06-2026 వరకు కేంద్రాలు: శంషిగూడ వార్డ్ ఆఫీస్,దత్తాత్రయ కాలనీ సాయిబాబా టెంపుల్,ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కామ్యూనిటీ హాల్.మీరు స్వయంగా వెళ్ళాలి మరియు మీ ఆధార్ కార్డ్ ను తప్పనిసరిగా తీసుకుని వెళ్ళాలి. వచ్చే నెల 15 వ తేదీ వరకు టైం ఉంది కాబట్టి అందరూ ఒకేరోజు కాకుండా మెల్లగా వెళ్లి సిబ్బందికి సహకరించగలరని కొరారు.



# లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన నోముల నరసింహా గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని బుధవారం సాయంత్రం పటాన్ చెరు లోని తన కార్యాలయంలో నరసింహా గౌడ్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి భవనం పనులను ప్రారంభించిన టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం పనులను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం డ్వాక్రా రుణాలను 5 లక్షల నుండి పది లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ గ్రామ సెక్రెటరీ మహిళా సమైక్య సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ హోల్ ని పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ మ్యాన్ హోల్ పగిలిపోవడంతో నీరు రోడ్లపై ప్రవహిస్తుందని, సమస్యను శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నామని తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా నివారణ చర్యలు చేపట్టి, వరద నీటి ప్రవాహాన్ని రోడ్డు పైకి రాకుండా నివారిస్తున్నామని తెలిపారు. డామేజ్ అయిన మ్యాన్ హోల్ ని పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ఇరిగేషన్ ఎ.ఇ సర్వేష్, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

